ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి
16 ఆదివారం 17 డిసెంబరు 2017

# చరిత్ర సృష్టించిన ఏఎన్నార్

▸▸ **జస్టిస్ చలమేశ్వర్ కితాబు**

ఏలూరు సిటీ, డిసెంబరు 16: అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించిన మహా మేధావి అని సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ పేర్కొన్నారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో అక్కినేని 4వ అంతర్జాతీయ పురస్కారాల సభలో ఆయన పాల్గొన్నారు. తెలుగు రాజధానులు మారుతూ వచ్చినప్పటికీ... తెలుగువా రంతా కలిసిమెలిసి ఉండాలన్న ఉద్దేశంతో ఆనాడు హైదరాబాద్‌లో తొలి సారిగా స్టూడియోను నిర్మించి అక్కినేని సాహసోపేత నిర్ణయం తీసుకున్నా రన్నారు. ఈ సందర్భంగా కళాతపస్వి కె.విశ్వనాథ్, సినీ రచయిత గొల్లపూడి మారుతిరావు, ప్రజాకవి వంగపండు ప్రసాదరావు తదితరులను సన్మానిం చారు. తాను దర్శకుడిగా మారడానికి ముఖ్యమైన కారకుడు అక్కినేని అని విశ్వనాథ్ పేర్కొన్నారు. ఈ సభలో అక్కినేని కుమార్తె నాగసుశీలతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




# నేను చూసిన తొలినటుడు అక్కినేని!

మా ఊరు మచిలీపట్నం.. అక్కడ ఇల్లరికం సినిమా శతదినోత్సవ సభ నిర్వహించారు. ఆ సభకు నేనూ వెళ్లా.. అక్కడే తొలిసారి అక్కినేనిని చూశా.. ఆ తరువాత కొంత కాలానికి ఆయనతో వేదిక పంచుకునే అవకాశం వచ్చింది.. అక్కడి నుంచి మా ఇద్దరి మధ్యా అనుబంధం పెరిగింది. నేడు సినీ రంగం హైదరాబాద్‌లో ఉందంటే అది అక్కినేని చలవేనని.. ఇలా అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల సభా వేదికపై సుప్రీంకోర్టు జడ్జి జాస్తి చలమేశ్వర్ అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. - మధ్య పేజీల్లో

(P.T.O)